సైబర్ బాబా - నలభై దొంగలు



సైబర్ ఆర్థిక నేరగాళ్ల మోసాల తీరు వివరించే చిన్న పుస్తకం

Office of RBI Ombudsman, Mumbai-II
Maharashtra & Goa

Translated into Telugu by TSCAB, CTI,
Hyderabad - 500030.

విషయ సూచిక

contd..

ముందు మాట

సైబర్ ఆర్థిక నేరాలు యెలా జరుగుతాయి? అందుకు గాను మనం తీసుకోవలసిన జాగ్రత్తలు యేమిటి? అనే అంశాలపై బ్యాంకు ఖాతాదారులలో సరి అయిన అవగాహన కల్పించాలనే సదుద్దేశ్యంతో 'రిజర్వ్ బ్యాంక్' వారు జూలై 2021 లో **"Be(A)ware"** అనే ఓ చిన్న పుస్తకాన్ని ముద్రించారు. అది బహుళ ప్రజాదరణ పొందిన విషయం మనందరికి తెలిసిందే. అంతగా ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం లేనివారి ఉపయోగార్థం, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బాంక్ (TSCAB), సహకార శిక్షణా సంస్థ (CTI), హైదరాబాద్ వారు ఆ పుస్తకాన్ని సెప్టెంబర్ 2021 లో తెలుగులోకి అనువదించి, **"తెలుసుకొందాం"** అనే పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించింది. ఆ పుస్తకం కూడా విశేష ప్రాచుర్యం పొందింది, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో.

అన్ని ప్రాంతాల్లోని ప్రజల్లో వీటిపై యింకా అవగాహన పెంచాలని, ముఖ్యంగా ఆన్ లైన్ లావా దేవీలపై ఎక్కువగా అవగాహన లేని విద్యార్థులను, యువకులను, వృద్ధులను, అంతగా చదువుకోని వారిని దృష్టిలో వుంచుకొని, 'రిజర్వ్ బ్యాంక్' వారు **"Raju, forty thieves"** అనే యింకో పుస్తకాన్ని ఫిబ్రవరి 2022 లో ముద్రించారు. "ఆన్ లైన్ లో ఆర్థిక మోసాలు ఎలా జరుగుతాయి? - వాటిని తప్పించుకొంటూ మనం మన కష్టార్జితాన్ని ఎలా కాపాడుకోవాలి ?" అనే విషయాలు అందరికీ మరింత తేలిగ్గా అర్థం కావాలనే సత్సంకల్పంతో - వాటిని యిలా ఒక బొమ్మల పుస్తకం రూపంలో ముద్రించడం యెంతో విశేషం.

ఈ పుస్తకం యొక్క పేరులో సూచించినట్లుగా ఇందులో "నలభై ఆర్థిక నేరాల" గురించి తెలియ జేయడమైనది. "రాజు" అనే వ్యక్తి యిందులో ముఖ్యమైన పాత్ర. రాజు ఒక సారి సాదాసీదా పౌరుడిగా, యింకో సారి రైతుగా, మరో సారి సీనియర్ సిటిజెన్ గా... యిలా అనేక రూపాల్లో .. కనిపిస్తాడు. ప్రతి పేజీ లోనూ మనం "చేయవలసినవి", "చేయకూడనివి" స్పష్టంగా చెప్పబడ్డాయి.

ఎంతో చక్కగా, విపులంగా యీ పుస్తకాన్ని యింగ్లీష్ లో ముద్రించిన "రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్ మన్, మహారాష్ట్ర (ముంబాయి & గోవా) వారు ఎంతో అభినందనీయులు. TSCAB-CTI, ఎకడమిక్ కన్సల్టన్సీ విభాగం వారు తెలుగులోకి యథాతథంగా (పేరులో చిన్న మార్పు తప్ప) అనువదించి మీ ముందు వుంచుతున్న యీ అనువాదం - **"సైబర్ బాబా - నలభై దొంగలు"** కుడా తెలుగు ప్రజలకు యెంతో వుపయోగ పడగలదని మా ప్రగాఢ విశ్వాసం.


రిజర్వ్ బ్యాంక్ వారికి మరీ మరీ కృతజ్ఞతలతో..

తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బాంక్ (TSCAB),
సహకార శిక్షణా సంస్థ (CTI),
Academic Consultancy Wing,
రాజేంద్రనగర్, హైదరాబాద్ 500030

మే 2022

Originally published in English by Reserve Bank of India, (Ombudsman), Mumbai-2 (Maharashtra & Goa)
Translated into Telugu by : S Satyanarayana, Academic Consultancy Wing, TSCAB, CTI, Hyderabad.


1. ఫిషింగ్(Phishing)$ కాల్స్ ద్వారా జరిగే మోసాలు



చేయవలసినవి (Do's) :

✓ మనకి తెలియని వాళ్ళనుంచి ఇలాంటి మెసేజులు / కాల్స్ వచ్చినప్పుడు, కె.వై.సి. అప్డేషన్ వివరాల గురించి మీ బ్యాంక్ బ్రాంచ్ కి ఫోన్ చేసితెలుసుకోండి. ✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.

$ "ఫిషింగ్ కాల్స్ (Phishing calls)" అంటే ఇ-మెయిల్ ద్వారానో, మెసేజ్ ద్వారానో మోసపూరితంగా ఒక లింక్ పంపి, అది 'క్లిక్' చేయగానే వైరస్ ద్వారా మన సమాచారాన్ని దొంగిలించడం.



మరి కొంతసేపటికి, రాజు అకౌంట్ లో నుంచి యాభై వేల రూపాయిలు విత్ డ్రా అయినట్లుగా SMS మెసేజి వచ్చింది.



రాజు వెంటనే యింతకు ముందు వచ్చిన నంబర్ కి ఫోన్ చేశాడు. ఎలాంటి సమాధానం రాలేదు. తను మోసపోయినట్లు రాజుకి అర్థమయ్యింది . అకౌంట్ వివరాలు పంపకుండా వుండవలసిందని బాధ పడ్డాడు.




చేయకూడనివి (Don'ts)

☒ మనకి తెలియని వారినుంచి మేసేజీలద్వారా కాని ఫోన్లద్వారా వచ్చిన 'లింకు"లను యెక్కడనుంచి వచ్చాయో తెలుసుకోకుండా 'క్లిక్' చేయకూడదు.

☒ గోప్యంగా వుంచుకోవలసిన మన బ్యాంక్ అకౌంట్ వివరాలను ఎవ్వరికీ తెలియజేయకూడదు.

2. విషింగ్ కాల్స్$ ద్వారా జరిగే మోసాలు


ఒక రోజు రాజుకి ఒక ఫోన్ కాల్ వచ్చింది.



చేయవలసినవి (Do's) :

✓ ఎవరిని అయినా నమ్మే ముందు మీ బ్యాంక్ బ్రాంచ్ కి ఫోన్ చేసి అసలు విషయమేమిటో తెలుసుకోండి.
✓ మీ OTP ని ఎట్టి పరిస్థితుల్లో ఎవరికీ చెప్పకండి. ✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.

$ "విషింగ్ కాల్స్" అంటే "తాము ప్రముఖ సంస్థ నుంచో – ఏదో బ్యాంక్ నుంచో మాట్లాడుతున్నాం " అంటూ యెవరికి తెలియకూడని మన బ్యాంక్ అకౌంట్ వివరాలు దొంగిలించటానికి మోసపూరితంగా చేసే ఫోన్ కాల్స్ .



రాజు వెంటనే తనకు దగ్గరలో వున్న xyz బ్యాంక్ బ్రాంచ్ కి వెళ్లి విచారించాడు. అలాంటి ఫోన్ బ్యాంక్ నుంచి రాలేదని తెలుసుకొని తను చేసిన తప్పు తెలుసుకొన్నాడు.
"మనకి తెలియని వాళ్ళని యెట్టి పరిస్థితుల్లోనూ నమ్మ కూడదు" అని అనుకున్నాడు.

చేయకూడనివి (Don'ts)

☒ "ఫలానా బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నాం" అంటూ ఫోన్లు చేసి మన బ్యాంక్ అకౌంట్ గురించిన రహస్య సమాచారాన్ని అడిగే వాళ్ళను నమ్మకూడదు. ఏ బ్యాంకూ అలాంటి సమాచారాన్ని ఫోన్లో అడగదు. గుర్తుంచుకోండి.

☒ ఈ డిజిటల్ యుగంలో బ్యాంక్ వివరాలను అదుగుతూ.. అపరిచితుల నుంచి వచ్చిన యేఫోన్ కాల్స్ కి స్పందించ కూడదు.


3. ఆన్ లైన్ మార్కెటింగ్ లో జరిగే మోసాలు




గుర్తుంచుకోండి

✓ మీ UPI PIN అవసరం డబ్బులు పంపేటప్పుడే గాని డబ్బులు మన అకౌంట్ లోకి వచ్చేటప్పుడు కాదు. ✓ డబ్బులు చెల్లించేటప్పుడు మొబైల్ నంబర్ సరి అయిందో కాదో ఒకటికి రెండు సార్లు సరి చూసుకోండి. ✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్నసైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.

మోసగాడు రాజుకి రు.14,990 లు చెల్లించాల్సింది పోయి, డబ్బులు తనకు వచ్చేట్లుగా 'రిక్వెస్ట్' ని పంపాడు. అది PIN ఎంటర్ చేయమంటుంది.





రాజు PINఎంటర్ చేశాడు. వెంటనే అతని ఎకౌంట్ లోనుంచి రు.14,990 లు మాయమయ్యాయి.



రాజుకి తను మోసపోయానని తెలిసింది. వెంటనే బ్యాంక్ బ్రాంచ్ కి వెళ్లి ఫిర్యాదు చేశాడు.




చేయకూడనివి (Don'ts)

- ☒ కొత్తవాళ్ళకు మన PIN నంబర్ ని యెట్టి పరిస్థితుల్లో చెప్పకూడదు.
- ☒ డబ్బులు మనకి రావలసినప్పుడు PIN నంబర్ వాడవలసిన అవసరం లేదు.

4. క్రెడిట్ కార్డుల పై వార్షిక ఫీజు రాయితీ అంటూ మోసపూరిత ఆఫర్లు


ఒక రోజు రాజుకి తనకి తెలియని ఓ వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది.




చేయవలసినవి (Do's)

✓ "మీ బ్యాంకునుంచి ఫోన్ చేస్తున్నాం" అని తెలియని నంబర్లనుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా వుండండి.
✓ మీరు మోసపోయారని తెలియగానే మీ బ్యాంకు కి ఫిర్యాదు చేయండి. ✓ ఇంకా నష్టపోకుండా మీ కార్డ్ ని వెంటనే బ్లాక్ చేయించుకోండి,
✓ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.

తన పేరు, ఫోన్ నంబరు, అకౌంట్ నంబర్, క్రెడిట్ కార్డ్ వివరాలు మోసగాడు చెప్పేసరికి ఆ ఫోన్ బ్యాంకు నుంచే వచ్చిందని రాజ నమ్మాడు. OTP చెప్పేశాడు..



మోసగాడు ఫోన్ పెట్టేశాడు. మరు క్షణంలో.. రాజకి తన అకౌంట్ లో నుంచి రు.12,000 లు విత్ డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది.



ఇప్పుడే మాట్లాడిన నంబర్ కి రాజ వెంటనే ఫోన్ చేశాడు. ఫోన్ 'స్విచ్ ఆఫ్ ' అని వచ్చింది.




రాజకి అర్థమయిపోయింది తను మోస పోయానని. 'OTP చెప్పకుండా వుండాల్సింది' అని అనుకొని బాధ పడ్డాడు. కాని అప్పటికే ఆలస్యం అయిపోయింది.



చేయకూడనివి (Don'ts)


☒ ఎవ్వరికీ, ఎట్టి పరిస్థితిలోనూ OTP చెప్పకూడదు. మోసగాళ్ళు మన అకౌంట్ వివరాలు తెలుసుకోగలరు. కానీ OTP మనం చెపితే తప్ప మన డబ్బులు విత్ డ్రా చేయలేరు. గుర్తుంచుకోండి..

5. ఎ.టి.ఎమ్ (ATM) కార్డ్ ల స్కిమ్మింగ్ లలో జరిగే మోసాలు.



మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు


- ✓ ATM లో డబ్బులు డ్రా చేసుకొనేటప్పుడు కార్డ్ పెట్టే స్లాట్ లో ఏవైనా కొత్త పరికరాలు అమర్చబడ్డాయేమో గమనించండి.
- ✓ అనుమానం వస్తే దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)


☒ అపరిచితులకు డబ్బులు విత్ డ్రా చేసి పెట్టమని మీ ATM కార్డ్ ని పొరపాటున కూడా యివ్వకండి. ముఖ్యంగా వయసులో పెద్దవారు, అంతగా చదువుకోనివారు మోసపోయే ప్రమాదం వుంది.

6. స్క్రీన్ షేరింగ్ యాప్ ల ద్వారా జరిగే మోసాలు



చేయవలసినవి (Do's) :

✓అపరిచితులను నమ్మకండి. ముందు వాళ్ళు సరి అయిన వాళ్ళో కాదో నిర్ధారించుకోండి. ✓మీ మొబైల్ ఫోన్ లో యాంటి వైరస్ / స్పాం (Spam) ని బ్లాక్ చేసే సాఫ్ట్ వేర్ ఇన్ స్టాల్ చేసుకొండి. ✓ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ SMS ల ద్వారా పంపబడ్డ యే 'యాప్' ను యెట్టి పరిస్థితుల్లోనూ డౌన్ లోడ్ చేసుకోవద్దు, ముఖ్యంగా స్ట్రీన్ షేరింగ్ యాప్స్. ఇవి చాలా ప్రమాదకరం.

7. సిమ్ కార్డ్ వివరాలు దొంగిలించి మోసాలు చేయడం.
(SIM swap or SIM cloning)




చేయవలసినవి (Do's) :

✓మనకి తెలియని వాళ్ళని నమ్మే ముందు మీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ ని అడిగి నిజానిజాలు తెలుసుకోండి.

✓ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.

రాజ మొత్తం తన వివరాలన్నీ పంపించాడు.





మోసగాడు సిమ్ కార్డ్ డిటైల్స్, ఆధార్ కార్డ్ వివరాలు వాడుకొని, బ్యాంక్ యూజర్ ID, పాస్ వర్డ్ మార్చుకొని, డబ్బులన్నీ తన ఎకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చేసుకొన్నాడు.



సిమ్ కార్డ్ ని మార్చడం వల్ల, రాజుకి ఎలాంటి మెసేజీలు రాలేదు. డబ్బులు ట్రాన్స్ఫర్ అయినట్లు మెయిల్స్ లో చూసుకొన్నాడు.



చేయకూడనివి (Don'ts)

☒ ఎట్టి పరిస్థితిలోనూ మీ ఆధార్ కార్డ్ వివరాలు గానీ, మీ సిమ్ కార్డ్ నెంబర్లు గానీ మనకి పరిచయం లేని వాళ్లకి చెప్ప కూడదు.

8. ఇంటర్నెట్ లో “సెర్చ్ యింజన్స్” ద్వారా జరిగే మోసాలు



చేయవలసినవి (Do's) :

✓ఇలా రీఛార్జ్ చేసుకొనే ముందు మీకు కనెక్షన్ యిచ్చిన సర్విస్ ప్రొవైడర్ ఫోన్ నంబర్, ఆ కంపెనీ కస్టమర్ కేర్ నెంబర్, మొదలైనవి తెలుసుకోండి. ✓ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)


☒ వెబ్ సెర్చ్ యింజన్లలో కనిపించే యే నంబరుకంటే ఆ నంబరుకి ఫోన్ చేయకండి – ముఖ్యంగా డబ్బులు చెల్లించాల్సి వచ్చినప్పుడు.


9 . Q R కోడ్[$] ల ద్వారా జరిగే మోసాలు

రాజ తన పాత కారుని అమ్మటానికి ఏదో ఓ కంపెనీ వెబ్ సైట్ లో పేరు నమోదు చేసుకొన్నాడు.



కొన్ని గంటల తరువాత ఒక వ్యక్తి (నిజానికి మోసగాడు) రాజని సంప్రదించాడు.






చేయవలసినవి (Do's) :

✓QR కోడ్ అంటే ఏమిటో ముందుగా వివరంగా తెలుసుకోండి.
✓ఏదైనా ట్రాన్సాక్షన్ అనుమానాస్పదమనిపిస్తే వెంటనే బ్యాంకుకి తెలియజేయండి. ✓ మీ దగ్గరలోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.

[$]QR కోడ్ యిలా వుంటుంది. →

Quick Response (QR) కోడ్ ని స్కాన్ చేయటం ద్వారా ఆ కోడ్ కి ముందే జత పరచబడిన సమాచారాన్ని చదువవచ్చు. ఆ సమాచారం యేదైనా కావచ్చు - బ్యాంక్ ఎకౌంట్ వివరాలు కావచ్చు. ఏదైనా వస్తువు ధర కావచ్చు. పాస్ పోర్ట్ వివరాలు కావచ్చు. అనేక రంగాల్లో యీ QR కోడ్ విరివిగా ప్రాచుర్యం పొందింది.




చేయకూడనివి (Don'ts)

☒ డబ్బులు మనకి రావలసినప్పుడు PIN (నంబర్) వాడవలసిన పనిలేదు.

☒ QR కోడ్ కూడా అంతే. మనం డబ్బులు పంపేటప్పుడే స్కాన్ చేయాలి. మనకు రావలసినప్పుడు కాదు.

10. సామాజిక మాధ్యమాలలో మనకు తెలిసిన వ్యక్తుల్లా నటిస్తూ చేసే మోసాలు.



చేయవలసినవి (Do's) :

- ✓ఇలాంటి మెసేజీలు వచ్చినప్పుడు నిజమైన వ్యక్తి కి ఫోన్ చేసో అతన్ని కలుసుకొనో అందులోని నిజానిజాలు తెలుసుకోండి.
- ✓ అనుమానమనిపిస్తే మీ దగ్గర లోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ మీ వ్యక్తిగత వివరాలు అంటే మీ మొబైల్ నెంబరు, మీ ఇ-మెయిల్ అడ్రెస్ లాంటివి అందరికి చెప్పకండి. "మేము మీ స్నేహితులం" అంటూ మీకు తెలియని వ్యక్తులనుంచి వచ్చిన ఫోన్లను తీసుకోకండి.

11. మన మొబైల్ డేటాని ఛార్జింగ్ కేబుల్ ద్వారా దొంగిలించడం (Juice Jacking)


రాజ చాలా అర్జెంట్ పని మీద వూరు వెళ్ళ వలసి వచ్చింది. తన ఫోన్ లో బ్యాటరీ అయిపోవచ్చిందని సగం దారిలో చూసుకొన్నాడు.





ఒక మోసగాడు వైరస్ వున్న చార్జింగ్ కేబుల్స్ తో ఒక చార్జింగ్ పాయింట్ పబ్లిక్ ఏరియా లో పెట్టుకొన్నాడు. రాజ అది చూశాడు.





చేయవలసినవి (Do's) :

✓మీ మొబైల్ లో "యాంటి-వైరస్ సాఫ్ట్ వేర్" ని వేసుకోండి. దాని వల్ల ఎవరూ మీ మొబైల్ ని ఆపరేట్ చేయలేరు.

✓ఇలాంటి సంఘటన మీకు జరిగితే, వెంటనే మీ దగ్గర లోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.




చేయకూడనివి (Don'ts)


☒ ప్రైవేట్ వ్యక్తుల ఛార్జింగ్ కేబుల్స్ ని / ఎడాప్టర్స్ ని వాడకండి – మీకు బాగా తెలిస్తే తప్ప.


12. “మీకు లాటరీ వచ్చింది” అంటు చేసే మోసాలు


“మీకు జాక్ పాట్ లాటరి వచ్చింది” అని రాజుకి ప్రముఖ సినిమా హీరో “పంకజ్” నుంచి ఫోన్ కాల్ వచ్చింది.



ఓ ప్రముఖ సినిమా హీరో గొంతుని అనుకరిస్తూ రికార్డ్ చేయబడ్డ ఆ ఆడియో మెసేజి విని రాజు నమ్మేసి, ఎగిరి గంతేశాడు. వెంటనే మెసేజిలో వున్న నంబర్ కి ఫోన్ చేసాడు.







చేయవలసినవి (Do's) :

✓మీరు కొనని లాటరీకి మీకు డబ్బులు వచ్చాయంటే మీరు ఎలా నమ్ముతారు? అత్యాశ కదూ?

✓ఇలాంటి సంఘటన మీకు జరిగి, మీరు మోసపోతే, వెంటనే మీ దగ్గరలోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ డబ్బులు వూరికే యెవ్వరూ పంపరు. ఆ వలలో పడి మోసపోవద్దు.
మీ డబ్బులు మీ కష్టార్జితం, గుర్తు పెట్టుకొండి.

13. “ఆన్ లైన్” ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాలు

రాజుని యీ మధ్యే ఉద్యోగంలో నుంచి తీసేశారు. ఆన్ లైన్ పోర్టల్స్ లో ఉద్యోగాల కోసం వెదకటం మొదలు పెట్టాడు. తన “బయో డాటా”ని చాలా వెబ్ సైట్లలో పెట్టాడు.



చేయవలసినవి (Do’s) :

✓డబ్బులు చెల్లించేముందు మీకు ఉద్యోగం ఆఫర్ చేసిన కంపెనీ గాని రిక్రూట్ మెంట్ ఏజన్సీ వివరాలని సరి చూసుకోండి.
✓ఏ మాత్రం అనుమానం వచ్చినా, వెంటనే మీ దగ్గర లోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.




చేయకూడనివి (Don'ts)

☒ "ఉద్యోగం యిస్తాం" లేదా "యిప్పిస్తాం" అన్న వాళ్లకి ఎవరికీ డబ్బులు ఇవ్వకండి. మీ డబ్బులు కష్టార్జితం – గుర్తు పెట్టుకోండి. నిజమైన కంపెనీ ఉద్యోగం యిచ్చేటప్పుడు డబ్బులు అడగదు.

14. దొంగ "అకౌంట్ నంబర్లు" సృష్టించి చేసే మోసాలు

రాజ తన కుటుంబం మొత్తానికి "ఆరోగ్య బీమా పాలసీ" తీసుకొందామని చాలా రోజులుగా అనుకొంటున్నాడు. ఒక రోజు ఆఫీసుకి వెళ్ళే దోవలో "ABC ఇన్సురెన్స్ కంపెనీ" వాళ్ళ స్టాల్ కనిపించింది.



చేయవలసినవి (Do's) :

✓ఇలా రోడ్ల పైన పెట్టిన స్టాల్స్ లో పాలసీలు తీసుకొనే ముందు అవి కంపెనీ వాళ్ళు పెట్టినవే అని నిర్ధారించుకోవాలి. ✓రిజిస్టర్డ్ ఆఫీసుకి వెళ్లి పాలసీల వివరాలు తెలుసుకోవటం మంచిది. ✓ఆన్ లైన్ లో డబ్బులు కేవలం అకౌంట్ నంబర్ కే పంపగలం. ✓మోసగాళ్ళు కంపెనీ పేరు కరక్ట్ గానే చెపుతారు. కాని డబ్బులు వాళ్ళ అకౌంట్ లోకి వెళ్ళేట్లు చూసుకొంటారు. మనం జాగ్రత్తగా వుండాలి. ✓ఏ మాత్రం అనుమానం వచ్చినా, వెంటనే మీ దగ్గర లోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.




☒ చేయకూడనివి (Don'ts) : అలా అసలు తెలియని వాళ్ళకి డబ్బులు చెల్లించవద్దు. మోసపోయే అవకాశాలు ఎక్కువ.

15. "ఇ-మెయిల్స్" ద్వారా జరిగే మోసాలు


రాజుకి రమేష్ అనే స్నేహితుడున్నాడు. ఒక రోజు ఒక మోసగాడు ఆ రమేష్ పంపిస్తున్నట్లుగా , "వైద్యం కోసం కొంత ఆర్థిక సహాయం చేయమని" రాజుకి ఒక మెయిల్ పంపుతాడు.



రాజు వెంటనే అతను చెప్పిన అకౌంట్ కి డబ్బులు పంపుతాడు. ఏమీ ఆలోచించుకోకుండా.



మర్నాడు రమేష్ కి ఫోన్ చేసి అతని ఆరోగ్యం గురించి అడుగుతాడు.





చేయవలసినవి (Do's) :

✓ఎవరికైనా ఇ-మెయిల్ ఆధారంగా డబ్బులు పంపేటప్పుడు ఎవరికి పంపుతున్నారో ఆ వ్యక్తిని సంప్రదించండి. తరువాతే డబ్బులు పంపండి. ఒకటికి రెండు సార్లు ఇ-మెయిల్ అడ్రెస్ సరిచూసుకోండి. ✓ఏ మాత్రం అనుమానం వచ్చినా, వెంటనే మీ దగ్గర లోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.








రాజు కొద్ది సేపు కలవరపడ్డాడు. సహాయం చేద్దామని అనుకొన్నాడు కాని పాపం కొద్ది అజాగ్రత్త వల్ల నష్ట పోవాల్సి వచ్చింది. ఇ-మెయిల్ ఐ.డి. ని అడిగి తెలుసుకొని వుంటే అసలు నిజం తెలిసేది.



చేయకూడనివి (Don'ts) :


☒ అలా ఏదో గుడ్డిగా నమ్మి డబ్బులు పంపకండి. ఇ-మెయిల్స్ ఒకటి రెండు సార్లు పరీక్షించుకోండి.

16. “మెసేజ్ యాప్స్” ద్వారా జరిగే మోసాలు.




చేయవలసినవి (Do's) :

✓ మనకి తెలియని నంబర్లనుంచి ఫోన్ వచ్చినపుడు జాగ్రత్తగా వుండాలి. ఎవరిని అయినా నమ్మే ముందు మీ బ్యాంక్ బ్రాంచ్ కి ఫోన్ చేసి అసలు విషయమేమిటో తెలుసుకోండి. ✓ మీ OTP ని ఎట్టి పరిస్థితుల్లో ఎవరికీ చెప్పకండి.
✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



మరి కొంతసేపటికి, రాజ అకౌంట్ లోనుంచి రు.20,000లు విత్ డ్రా అయినట్లుగా మెసేజి వచ్చింది. వెంటనే యిందాక ఫోన్ చేసిన వ్యక్తికి ఫోన్ చేశాడు. "స్విచ్ ఆఫ్" అని వచ్చింది. దాంతో రాజ కి అర్థమయి పోయింది తను మోసపోయానని.




చేయకూడనివి (Don'ts) :

☒ మనకి తెలియని వ్యక్తులనుంచి వచ్చిన యే మెసేజిలను నమ్మకండి. ముఖ్యంగా బ్యాంక్ కి సంబంధించినవి.

☒ కార్డ్ డిటైల్స్ ఎవ్వరికీ చెప్పకండి. చిన్న చిన్న బహుమతులకు (Gifts) ప్రలోభ పడకండి.


17. మన ఆస్తి పత్రాలు తీసుకొని మన పేరున బ్యాంక్ లోన్లు తీసుకోవటం




చేయవలసినవి (Do's) :

✓ అపరిచితులను నమ్మి వారి చేతికి మీ ఆస్తి పత్రాలను (Documents) ఇవ్వకండి. మోసపోగలరు.

✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.









చేయకూడనివి (Don'ts) :

☒ ఏ విచారణ జరపకుండా మన ఆస్తి పత్రాలను అపరిచితులకు యివ్వ కూడదు. అప్పు కోసం రిజిస్టర్డ్ ఆఫీసులకే వెళ్లండి. ఆన్ లైన్ లో కాదు.


18. ఆన్ లైన్ బెట్టింగ్ లో జరిగే మోసాలు



చేయవలసినవి (Do's) :

✓ ఎప్పుడైతే నకిలీ వెబ్ సైట్లలోనో యాప్ ల లోనో మోసపోయామని గ్రహించగానే మీ డెబిట్ కార్డ్ / మీ బ్యాంక్ అకౌంట్ / మీ UPI సర్వీస్ లను – ఇంకా నష్ట పోకుండా ఆపించుకోండి.

✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.




చేయకూడనివి (Don'ts) :

☒ మనకి తెలియని వెబ్ సైట్లలో డబ్బులు ఎప్పుడూ చెల్లించకూడదు.

19 . వాక్సినేషన్ ఉచితంగా వేస్తామంటూ చేసే ఆర్థిక నేరాలు.

ఒక రోజు రాజుకి ఓ తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది.



చేయవలసినవి (Do's) :

✓ OTP ఎందుకు అడుగుతున్నారో తెలుసుకోవాలంటే మీకొచ్చిన SMS పూర్తిగా చదవండి.

✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts) :

☒ మీ ఆధార్ నంబరు, మీ PAN నంబర్, మీకొచ్చిన OTP ఎవ్వరికీ చెప్పకండి.

20. కోవిడ్ పరీక్షల పేరుతో ఆన్ లైన్ మోసాలు



చేయవలసినవి (Do's) :


✓ కోవిడ్ పరిక్షలు రిజిస్టర్డ్ లేబొరేటరీస్ లోనే చేయించుకొండి. ✓ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పాలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts) :


☒ ఆన్ లైన్ లో డబ్బులు ఎడ్వాన్స్ గా పంపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరంటే వారికి పంపకూడదు.

21. “బ్యాంక్ రికవరీ ఏజంట్స్” అంటూ చేసే మోసాలు



చేయవలసినవి (Do’s) :


✓ రికవరీ ఏజంట్ల గుర్తింపు కార్డ్ అడగండి. అతని దగ్గర బ్యాంక్ వారి నుంచి వచ్చిన రికవరీ నోటిస్ వుందా లేదా చూడండి. అనుమానం వస్తే బ్యాంక్ బ్రాంచ్ కి ఫోన్ చేసితెలుసుకోండి. ✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పొలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ సరి అయిన రసీదు యివ్వక పోయినా / ఆథరైజేషన్ లెటర్ చూపకపోయినా యే రికవరీ ఏజంట్ కి డబ్బులు యివ్వకూడదు.

22. సంక్షేమ పథకాల పేరుతో మోసాలు.



చేయవలసినవి (Do's) :

✓ ప్రభుత్వ పథకాల వివరాల కోసం మీ గ్రామ పంచాయతీ లేదా తహసిల్దార్ కార్యాలయాలని సంప్రదించండి. ఫోన్లలో మీ వివరాలను చెప్పకండి. ✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.




చేయకూడనివి (Don'ts)

☒ ఫోన్లలో యిలా ఎవరైనా కట్టు కథ వినిపిస్తే నమ్మకండి. మీ వివరాలన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో వున్నాయి. అన్నీ సరి చూసుకొనే మీకు రావాల్సిన సబ్సిడీ డబ్బులు పంపుతారు.


☒ మీ OTP ఎవ్వరికీ పంపకండి.

23. చైన్ మార్కెటింగ్ స్కీముల్లో మోసాలు



చేయవలసినవి (Do's) :


✓ఇలాంటి మోసపూరిత స్కీముల్లో చేరవద్దు. ఇందులో చాలా స్కీములు న్యాయబద్ధమైనవి కావు. ఉదా: పిరమిడ్ స్కీములు, పాంజీ స్కీములు (లేని కంపెనీల పేరుతో యింకొకరి డబ్బులని ఎరగా చూపడం) ✓మీ స్నేహితుడైనా, మీ బంధువైనా సరే మర్యాదగా ఇలాంటి స్కీముల్ని తిరస్కరించండి. ✓ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.




చేయకూడనివి (Don'ts)

☒ అలాంటి అర్థం పర్థం లేని స్కీములలో చేరకండి. మోసపోతారు. తస్మాత్ ! జాగ్రత !

24. "ఇంటి నుంచే పని చేయండి" (Work from home) అంటూ చేసే మోసాలు



✓ చిన్న చిన్న URLs (Uniform Resource Locators – మన యింటి అడ్రస్ లాగా ప్రతి వెబ్ సైట్ కి వుండే అడ్రెస్) వున్న వెబ్ సైట్ల జోలికి, యింకా అసలు మనకి తెలియని కొత్త కొత్త వెబ్ సైట్ల జోలికి వెళ్ళకండి. ✓ ఒక్కో సారి యీ వెబ్ సైట్లలో యిచ్చే అప్లికేషన్ ఫాంస్ లో, పంపే ఇ-మెయిల్స్ లో ఇంగ్లీష్ సరిగా వుండదు, స్పెల్లింగ్ తప్పులు వుంటాయి. గుర్తు పెట్టుకోండి. ✓ ఎదుటి వారి నిజాయితీనీ తెలుసుకోకుండా, తొందర పడి మన బ్యాంకింగ్ వివరాలను యివ్వకండి. ✓ ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ ఎట్టి పరిస్థితిలోనూ మీ వ్యక్తిగత వివరాలను, మీ ఆధార్ / PAN కార్డ్ లాంటివి మనకు తెలియని వ్యక్తులకు ఇ-మెయిల్ లో పంపకండి. ☒ లాయర్ ని సంప్రదించకుండా ఏ అగ్రిమెంట్ మీదా సంతకం పెట్టకండి. ☒ ఉద్యోగాల కోసం ఎవరికీ డబ్బులివ్వకండి. మంచి కంపెని యెప్పుదూ డబ్బులు అడగదు.


25. “ఆన్ లైన్ షాపింగ్”లలో జరిగే మోసాలు

“మొబైల్ ఫోన్స్ అతి తక్కువ ధరలో కొనుక్కోండి” అంటూ ఒక రోజు రాజుకి ఒక మెసేజ్ వచ్చింది. రాజు యెంతో ఉత్కంఠతో ఆ లింక్ ని క్లిక్ చేశాడు. సగం ధరలో (50 శాతం డిస్కౌంట్ లో) మొబైల్ ఫోన్సు అమ్మకానికి వుండటం చూసి, ఆశ పడి రాజు వెంటనే అందులో వున్న నంబరుకి ఫోన్ చేశాడు.



చేయవలసినవి (Do’s) :

✓ మీరు ఎప్పుడు “ఆన్ లైన్ షాపింగ్” చేసినా సెక్యూర్డ్ వెబ్ సైట్ లలో నే చేయండి. వెబ్ సైట్ లోకి వెళ్లగానే ఓ చిన్న తాళం గుర్తు గాని “https’ అనిగాని వుందో లేదో చూసుకోండి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

- ☒ ఎట్టి పరిస్థితిలోనూ మనకి తెలియని వెబ్ సైట్లలో “ఆన్ లైన్ షాపింగ్” చేయరాదు.
- ☒ ఆన్ లైన్ లో షాపింగ్ చేసేటప్పుడు గిఫ్ట్ కార్డులను వాడకండి, మనీ ట్రాన్స్ఫర్లనూ చేయకండి. ఆ డబ్బులు ఎవరికి వెళ్ళాయో తెలుసుకోవటం తరువాత కష్టం.

26. పబ్లిక్ స్థలాల్లో ఉచిత "వై-ఫై" ల ద్వారా జరిగే మోసాలు


రాజ ఓ ఆదివారం తన కుటుంబ సభ్యులతో షాపింగ్ మాల్ కి వెళతాడు. కొన్ని దుస్తులు, కొన్ని కిరాణా సామాన్లు కొన్నాడు. డబ్బులు చెల్లించటానికి కౌంటర్ దగ్గరికి వెళతాడు.



చేయవలసినవి (Do's) :

✓ సురక్షిత ప్రదేశాల్లోనే ఉచిత 'వై-ఫై' వాడండి. ఎక్కడ బడితే అక్కడ వాడకండి. మోసపోయే ప్రమాదం వుంది.

✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ ‘ఉచిత వై-ఫై’ వాడేటప్పుడు ఆలోచించండి. పబ్లిక్ ప్రదేశాల్లో “వై-ఫై” ద్వారా మన వివరాలు అంటే బ్యాంకు అకౌంట్లు, యూజర్ ఐ. డి., పాస్ వర్డ్స్ లాంటివి చాలా తేలికగా కాజేయ వచ్చు. తరువాత బాధ పడి ప్రయోజనం లేదు.

27. “ఉచిత ఆఫర్ల” లో జరిగే మోసాలు



చేయవలసినవి (Do’s) :


✓ ఇలాంటి ప్రక టనలలో ఒక వేళ అవి పేరున్న కంపెనినీలవయితే వాళ్ళ వెబ్ సైట్ కి వెళ్లి ప్రకటన సరి అయిందో కాదో చూసుకొండి. అప్పటి వరకు వినని కంపెనీలవయితే వాటి జోలికి పోకండి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)


☒ అలా "ఉచితం" అనగానే నమ్మేయకండి. మనమెవరో తెలియని వాళ్ళు యేదైనా మనకి ఉచితంగా ఎందుకు యిస్తారు ? ఆలోచించండి. ఇలా మోసపోయి, మన కష్టార్జితాన్ని పోగొట్టుకోకండి.

28. తక్కువ వడ్డీకి అప్పులు యిస్తామంటూ చెసే మోసాలు



చేయవలసినవి (Do's) :


✓ అంత తేలిగ్గా అప్పు యిస్తున్నారంటే ఒకటి రెండు సార్లు అలోచించాలి. అలాంటివి నిజమో లేకపోతే మోసపురితమైనవో చూసుకోవాలి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)


☒ ఎప్పుడూ అలా మనకి తెలియని వాళ్ళ మాటలు నమ్మి డబ్బులు పంపకండి. బ్యాంకులు, యితర రిజిస్టర్డ్ ఆర్థిక సంస్థలు అప్పు మంజూరు చేసేటప్పుడు డబ్బులు అడగవు. గుర్తుంచుకోండి !

29. "క్రెడిట్ కార్డ్ యాక్టివేట్ చేయాలి" అంటూ చేసే మోసాలు



చేయవలసినవి (Do's) :

✓ ఎలాంటి చేదు అనుభవం ఎదురైనా .. యింకా నష్ట పోకుండా వెంటనే కార్డ్ ఆపించండి అంటే బ్లాక్ చేయించండి. ✓ ఇ-మెయిల్ ద్వారానో - లెటర్ ద్వారానో లేదా మీ బ్యాంక్ హోమ్ బ్రాంచ్ కి వెళ్ళి ఒక ఫిర్యాదు యివ్వండి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ మీ కార్డ్ వివరాలు, OTP ఎవ్వరికి చెప్పకండి. క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ విషయంలో బయటి వాళ్ళని నమ్మకండి. మొబైల్ అప్లికేషన్ ద్వారా యాక్టివేట్ చేసుకోండి. గుర్తుంచుకోండి – ఏ బ్యాంకూ OTP అడగదు.

30.“క్రెడిట్ కార్డ్ లిమిట్ పెంచుతాము” అంటూ చేసే మోసాలు



చేయవలసినవి (Do’s) :

✓ ఎలాంటి చేదు అనుభవం ఎదురైనా .. యింకా నష్ట పోకుండా వెంటనే కార్డ్ ఆపించండి అంటే బ్లాక్ చేయించండి. ✓ ఇ-మెయిల్ ద్వారానో - లెటర్ ద్వారానో లేదా మీ బ్యాంక్ హోమ్ బ్రాంచ్ కి వెళ్ళి ఒక ఫిర్యాదు యివ్వండి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



కొంత సేపటికి రాజుకోక మెసేజ్ వచ్చింది. "తన అకౌంట్ నుంచి రు.70,000 లు విత్ డ్రా" అయినట్లు.

చేయకూడనివి (Don'ts)

☒ క్రెడిట్ కార్డ్ అప్ డేషన్ / యాక్టివేషన్ విషయంలో బయటి వాళ్ళని నమ్మకండి. గుర్తుంచుకోండి – ఏ బ్యాంకు OTP అడగదు.

31.“ఆధార్ కార్డ్” వివరాలను పదిల పరుచుకోవడం.



చేయవలసినవి (Do's) :

✓ మీ బ్యాంక్ అకౌంట్ తో లింక్ అయిన మొబైల్ నంబర్ సరి చూసుకోండి. ✓ తరచుగా మీ బ్యాంక్ స్టేట్ మెంట్ గాని పాస్ బుక్ గాని చూసుకొంటూ వుండండి. ✓ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పొలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ బ్యాంకింగ్ పరంగా మీ వ్యక్తిగత వివరాలను, అంటే ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ నంబర్, డెబిట్ క్రెడిట్ కార్డ్ నంబర్లు యెవరికీ చెప్పకండి.

32.“కాష్ బ్యాక్ ఆఫర్లు” అంటూ జరిగే మోసాలు.

రాజ ఇంటర్ నెట్ లో యెప్పుడూ చాలా బిజీ గా వుంటాడు. ఆన్ లైన్ షాపింగ్ లో చాలా ఆఫర్లు వుంటాయని యే వస్తువైనా ఆన్ లైన్ లో నే కొంటూ వుంటాడు.



చేయవలసినవి (Do's) :

✓ ఎలాంటి చేదు అనుభవం ఎదురైనా .. యింకా నష్ట పోకుండా వెంటనే కార్డ్ ఆపించండి అంటే బ్లాక్ చేయించండి. ✓ ఇ-మెయిల్ ద్వారానో - లెటర్ ద్వారానో లేదా మీ బ్యాంక్ హోమ్ బ్రాంచ్ కి వెళ్ళి ఒక ఫిర్యాదు యివ్వండి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



రాజ UPI PIN ఎంటర్ చేయగానే అతని అకౌంట్ లో నుంచి రు.20,000లు డెబిట్ అయిపోయాయి.
రాజ ఎన్ని సార్లు ఫోన్ చేసినా అవతలనుంచి సమాధానం లేదు.

చేయకూడనివి (Don'ts)


☒ ఎవ్వర్ని గుడ్డిగా నమ్మకండి. అలాంటి ఆఫర్స్ వచ్చాయంటే వాటి నిజాయితీని తెలుసుకోవాలి.
☒ UPI PIN అవసరం మనం డబ్బులు చెల్లించేటప్పుడే – మనకు డబ్బులు రావలసినప్పుడు కాదు.

33. డిస్కౌంట్ల పేరుతో జరిగే మోసాలు.



చేయవలసినవి (Do's) :


✓ ఎవరికైనా అడ్వాన్స్ ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా వుండాలి. వ్యక్తి వివరాలు తెలుసుకోకుండా ఇవ్వకూడదు. ✓ OTP SMS లో యెంత చెల్లిస్తున్నాం, యే అకౌంట్ కి చెల్లిస్తున్నాం, యెవరికి చెల్లిస్తున్నాం మొదలైన అన్ని వివరాలు వుంటాయి. చదువుకోండి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ ఎవ్వర్ని గుడ్డిగా నమ్మకండి. అలాంటి ఆఫర్స్ యిస్తున్నారని మోసపోకండి. వాటి నిజాయితీని తెలుసుకోవాలి.

34. “ధార్మిక సంస్థల” పేరుతో జరిగే మోసాలు.



చేయవలసినవి (Do's) :


✓ ఎలాంటి ఛారిటీ సంఘం అయినా దాని గురించి సవివరంగా తెలుసుకోండి. “ధార్మిక సంస్థల” పేరుతో ఘరానాగా మోసం చేసే ప్రమాదం లేకపోలేదు.

✓ వీటి వెబ్ సైట్ లు అసలైనవిగా కనిపిస్తాయి గాని కాక పోవచ్చు.

✓ మన దగ్గర డబ్బు గుంజటానికి చాలా తీయని కబుర్లు చెపుతారు. ధార్మిక సంభాషణలు చేస్తారు.

✓ ఏవో మాయ మాటలతో మనల్ని మంత్రం ముగ్ధుల్ని చేసి ఎలాగోలాగ డబ్బు ఏదో రూపంలో కాజేస్తారు.

✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.




రాజు రు.50,000లు వెంటనే పంపాడు. ఎన్ని రోజులు గడిచినా స్మార్ట్ ఫోన్లు రాలేదు. తరువాత రాజు విచారిస్తే అసలు అలాంటి సంస్థే లేదని అదంతా పెద్ద మోసమని తెలిసింది. "ధార్మిక సంస్థల" ముసుగులో చేయబడ్డ మోసానికి రాజు నిండా బలి అయ్యాడు.

చేయకూడనివి (Don'ts)

☒ "గూగుల్" లో సెర్చ్ చేసి కనిపించిన నంబర్ కి గుడ్డిగా ఫోన్ చేసి మోస పోకండి. గుర్తుంచుకోండి. మీ కష్టార్జితాన్ని కాజేయటానికి మోసగాళ్ళు యెన్నో వలలు పన్నుతుంటారు.

35. “ఫిక్స్ డ్ డిపాజిట్” ల మీద ఓవర్ డ్రాఫ్ట్




చేయవలసినవి (Do’s) :

✓ మీరు సంతకం పెట్టే ప్రతి డాక్యుమెంట్ చదవండి. అది యేమిటో తెలుసుకోండి. గుడ్డిగా సంతకం పెట్టకండి.

✓ వీలైతే బ్యాంక్ ని సందర్శించండి లేదా నమ్మకమైన వ్యక్తి ద్వారా “నెట్ బ్యాంకింగ్” లో బ్యాంక్ లావా దేవిలు జరపండి. అంతే గాని ఫోన్లలో మాట్లాడే వ్యక్తుల మాటలు నమ్మకండి. జీవితాన్ని వెచ్చించి కూడబెట్టుకొన్న డబ్బు అది.

✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.




చేయకూడనివి (Don'ts)


☒ ఎట్టి పరిస్థితిలోనూ గుడ్డిగా సంతకాలు పెట్టకండి. ముఖ్యమైన డాక్యమెంట్లను యెవ్వరికి ఇవ్వకండి. మీ కష్టార్జితాన్ని మోసగాళ్ళ మాటలు నమ్మి పోగొట్టుకోకండి.

36. మోసపూరిత ‘యాప్స్’ ద్వారా చేసే మోసాలు (స్కిమ్మింగ్)

“మీరు యింటి నుండే నెలకు లక్ష రూపాయిల వరకు సంపాదించండి.
వెంటనే ఫోన్ నం. 95xxxxx492 ని సంప్రదించండి”

ఒక రోజ యిలా ఒక మెసేజ్ రాజుకి వచ్చింది. రాజ ఓ నిరుద్యోగి. ఆశపడి వెంటనే ఆ ఫోన్ నంబర్ కి డయల్ చేశాడు.





రాజ యాప్ డౌన్ లోడ్ చేసుకొన్నాడు. రాజ పని చేయటం మొదలు పెట్టాడు. పని తేలికగా వుంది. అందులో యే మోసమూ కనబడలేదు. కానీ, మోసగాడు ఆ యాప్ ద్వారా రాజ ప్రతి విషయాన్ని ట్రాప్ చేసుకో గలుగుతున్నాడు. ఈ విషయం రాజుకి తెలియదు.



కొన్ని రోజులకి రాజ బ్యాంకు వివరాలు, యూజర్ ఐ.డి., పాస్ వర్డ్ తదితర ముఖ్యమైన సమాచారాన్ని మోసగాడు తెలుసుకో గలిగాడు. రాజ కి వచ్చిన ప్రతి ఇ-మెయిల్ చూడగలుగుతున్నాడు - OTP లతో సహా.

చేయవలసినవి (Do's) :

✓ ఫోన్లలో మాట్లాడే వ్యక్తుల మాటల్ని నమ్మకండి. వాళ్ళ వెబ్ సైట్ పరీక్షించండి.

✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పాలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.

కొన్ని రోజుల తరువాత. తన అకౌంట్లో నుంచి రు.50,000 లు విత్ డ్రా అయినట్లు గా రాజుకి మెసేజి వచ్చింది.
రాజుకి ఎలా యిది సాధ్యమో యెంత ఆలోచించినా అర్ధం కాలేదు.



తరువాత రాజుకి తెలిసింది యేమిటంటే
"తన సిస్టమ్ తను యింతకు మునుపు డౌన్ లోడ్ చేసుకొన్న యాప్ ద్వారా స్కిమ్మింగ్ $చేయబడింది" అని. అలా తన సమాచారాన్ని దొంగిలించి తన బ్యాంక్ అకౌంట్ లో నుంచి డబ్బులు కాజేశారని.




చేయకూడనివి (Don'ts)

☒ SMS మెసేజిల ద్వారా గాని, ఇ-మెయిల్స్ ద్వారా గానీ పంపబడిన లింకులను ఉపయోగించి, వాటి నిబద్ధతను తెలుసుకోకుండా, యే 'యాప్ ల' ను డౌన్ లోడ్ చేసుకోకండి.


$"స్కిమ్మింగ్" అంటే కార్డ్ స్వైప్ లేదా ఇతర పరికరంతో క్రెడిట్ లేదా డెబిట్ కార్డు వివరాలను మోసపూరితంగా కాపీ చేసే చర్య.

37. అధిక వడ్డీల తో అప్పులు - బెదిరింపులతో వసూళ్ళు



చేయవలసినవి (Do's) :


✓ ఇలాంటి యాప్స్ తో జాగ్రత్తగా వుండండి. అలాంటి కంపెనీలు రిజిస్టర్డా కాదా అని పరిశీలించుకోండి . ఒక వేళ అది NBFC అయితే https://www.rbi.org.in/Script/BS_NBFCList.aspx అనే RBI వెబ్ సైట్ కి వెళ్ళి అన్ని వివరాలు అంటే కంపెనీ రిజిస్ట్రేషన్ నంబర్, అప్పు యిస్తున్నపుడు వాళ్ళు విధించే నియమ, నిబంధనలు, వడ్డీ రేట్లు, తిరిగి చెల్లించ వలసిన సమయం, వాయిదాల వివరాలు.. అన్నీ తెలుసుకోండి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ మొబైల్ యాప్ ల లో కనిపించే కంపెనీల గురించి విచారించకుండా, వడ్డీ రేట్లు తెలియకుండా, వాళ్ళ రిజిస్ట్రేషన్ వివరాలు విచారించకుండా అప్పు యిస్తున్నారు కదా అని తీసుకోకండి. తరువాత వాళ్ళ చిత్రహింస భరించలేరు.


38. కార్డ్ క్లోనింగ్[$] ద్వారా జరిగే మోసాలు




చేయవలసినవి (Do's) :

✓ మీ PIN నంబరుని ఎవ్వరికీ కనిపించకుండా "ఎంటర్" చేయండి. తరచుగా PIN మారుస్తూ వుండండి. మీరు బయట బిల్లులు చెల్లించేటప్పుడు మీ సమక్షం లోనే "స్వైప్" చేయమనండి, ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.

[$] క్లోనింగ్ అంటే మన డెబిట్/క్రెడిట్ కార్డులలోని వివరాలను ఓ ఎలెక్ట్రానిక్ పరికరం ద్వారా దొంగిలించి యింకో నకిలీ కార్డ్ తయారు చేసి, PIN నంబర్ అడిగి తెలుసుకొని అకౌంట్ల నుంచి డబ్బులు కాజేయటం.



వైటర్ కార్డ్ తీసుకోని, బయటికి వెళ్లి, స్కిమ్మింగ్ మెషిన్ లో స్వైప్ చేసి, కార్డ్ వివరాలు కాజేస్తాడు. ఇవేవి రాజు కి తెలియవు.




తరువాత - వైటర్ దొంగిలించిన ఆ వివరాలన్నిటిని మరో మోసగానికి అమ్మేస్తాడు. ఆ మోసగాడు నకిలీ కార్డ్ చేసుకొని, రాజ బ్యాంక్ అకౌంట్లో దబ్బులన్నీ కాజేస్తాడు.

చేయకూడనివి (Don'ts)


☒ మీ డెబిట్/క్రెడిట్ కార్డులను ఎవ్వరికీ ఇవ్వకండి. మీ PIN నంబర్ యెవరికి చెప్పకండి. మీ కార్డులను బయటకు తీసుకొని వెళ్ళనీయకండి.

39. మన డెబిట్/క్రెడిట్ కార్డుల వివరాలు స్నేహితులకు/ బంధువులకు చెప్పటం ద్వారా జరిగే నష్టాలు.



చేయవలసినవి (Do's) :

✓ తరచుగా మీ PIN మారుస్తూ వుండండి. ✓ ఒక వేళ మీరు మోసపోయారని యే మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ మీ డెబిట్/క్రెడిట్ కార్డులను ఎవ్వరికీ ఇవ్వకండి/ వివరాలను ఫోన్లలో పంపించకండి.


☒ మీ PIN నంబర్ యెవరికి చెప్పకండి. తరువాత నష్ట పోయేది మీరే.

40. పేమెంట్ స్పూఫింగ్ ద్వారా జరిగే మోసాలు



చేయవలసినవి (Do's) :

✓ ఒక వేళ మీరు వ్యాపారస్థులయితే – మీ షాపు లో UPI ద్వారా పేమెంట్ జరిగితే వెంటనే మీ అకౌంట్లోకి డబ్బులు వచ్చాయా లేదా అని చూసుకోవాలి. ✓ఏ మాత్రం అనుమానం వచ్చినా, మీ దగ్గరలో వున్న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుచేయండి. లేదా https://cybercrime.gov.in అనే పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయండి.



చేయకూడనివి (Don'ts)

☒ మన అకౌంట్ లో డబ్బు పడనంతవరకు ట్రాన్సాక్షన్ పూర్తి అయినట్లు కాదు. గుర్తుంచుకొండి.

తెలుగు లోకి అనువదించి ముద్రించిన వారు:

తెలంగాణా రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్

సహకార శిక్షణా సంస్థ

Academic Consultancy Wing,

రాజేంద్ర నగర్,

హైదరాబాద్ - 500030

Office of the RBI Ombudsman (Mumbai—II)

Maharashtra And Goa

Design, content and execution : Raj Kumar, M. Muralidhar, Forum Modi, Viswas Krishna, P P Bhagat

Cover design, lay out & illustration by **Story Mirror**.